# ప్రభుత్వ ఆసుపత్రికి కూలర్లు కుర్చీలు అందజేత



**పెద్దవడుగూరు,జులై26.అక్షరటైమ్స్:-** పెద్దవడుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం కుర్చీలు మరియు కూలర్లు సీలింగ్ ఫ్యాన్ లు కూల్ వాటర్ క్యాన్ లు టిడిపి నాయకుడు చిన్న వడుగూరు దివాకర్ రెడ్డి జెసి ప్రభాకర్ రెడ్డి సతీమణి ఉమాదేవి జన్మదిన సందర్భంగా ఆసుపత్రికి అందజేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఓపి, పలు వార్డుల్లో చికిత్స కోసం వచ్చే రోగులు మరియు వారి వెంట వచ్చే వారికి ఉపయోగపడేలా ఈ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి స్ఫూర్తితో, జెసి ప్రభాకర్ రెడ్డి సతీమని ఉమాదేవి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం చేస్తున్నాంఅని తెలిపారు. అనంతరం డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ ఆసుపత్రిలో వస్తువుల కొరత తీర్చినందుకు తాడపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి ఉమాదేవికి చిన్నవడుగూరు దివాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాహనాలు తనిఖీలు నిర్వహించిన పోలీసులు



**పెద్దవడుగూరు,జులై26.అక్షరటైమ్స్:-** మండల కేంద్రంలోని కాసేపల్లి టోల్గేట్ వద్ద సిఐ నరేందర్ రెడ్డి ఎస్సై రాఘవేంద్రప్ప వాహనాలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైతే వాహనదారులు మోటార్ వాహన చట్టం ను అతిక్రమించి వాహనాలను నడుపుతున్న వ్యక్తులతో పాటు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఫైన్ లు విధించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనం యొక్క రికార్డులను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని వాహనదారులకు సూచించారు. అలా కాకుండా వాహన చట్టాలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## తాగు నీటి సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు



**డి.హిరేహాల్,జూలై26.అక్షరటైమ్స్:-** రాయదుర్గం శాసనసభ్యుడు కాల్వ శ్రీనివాసులు మలపనగుడి గ్రామ ఎస్.సి కాలనీ ప్రజలు గత కొన్ని సంవత్సరాలు గా తాగు నీటికోసం తీవ్రమైన ఇబ్బంది గురించి ఎన్నోసార్లు అధికారులకి గతంలో వేడుకొన్న ఎవరు పట్టించుకో లేదని తాగునీటి సమస్యను కాలవ శ్రీనివాసులు కి ప్రజా దర్బారులో ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది అని గతంలో ఎన్నోసార్లు చెప్పినా అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ పట్టించుకో లేదని విన్నపం చేసుకున్నాము. అందుకు స్పందించిన ఆయన అధికారులోతో చర్చించి కొద్ది రోజుల్లోనే , నీటి సమస్య పరిష్కారం చూపుతాను అని మాట ఇచ్చారు. ఆదే ప్రకారంగా శనివారం రాత్రి బోర్ వేయడం జరిగింది. బోర్ వేయడంతో నీరు పుష్కలంగా పడడంతో మలపనగుడి ప్రజలు మరియు ఎస్.సి కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటివరకు ఎస్సీ కాలనీకి ఒక బోరు గాని ఒక సీసీ రోడ్డు గానీ మరొకటి అభివృద్ధి చేయలేదు కాల్వ శ్రీనివాసులు నీటి సమస్య పూర్తయిపోయింది అతి త్వరలోనే ఎస్సీ కాలనీకి అన్ని రకంగా ప్రజల్ని ఆదుకుంటామని చెప్పారని గ్రామ ప్రజలు అన్నారు.


## ఓబిసి మోర్చా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కాపురామచంద్రారెడ్డి





**రాయదుర్గం,జూలై26.అక్షరటైమ్స్:-** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షు డు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షు డు గోపి శ్రీనివాస్ అధ్యక్షతన, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఇన్‌చార్జ్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షు డు, మాజీ శాసనసభ్యు డు కాపు రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ , రాష్ట్ర అధ్యక్షు డు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ఓబీసీ మోర్చా కార్యాచరణ, సభ్యత్వ విస్తరణ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రానున్న పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు ప్రతి జిల్లాలో ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడం, బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని విస్తరించడం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరవేయడం, సామాజిక వర్గాల మధ్య పార్టీకి మరింత ఆదరణ పెంపొందించే విధంగా కార్యాచరణ చేపట్టాలని నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల ఓబీసీ మోర్చా అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జులు, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా పాండురంగ స్వామి రథయాత్ర





**రాయదుర్గం,జూలై26.అక్షరటైమ్స్:-** రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద గల శ్రీ పాండురంగ స్వామి ఆలయం స్వకులసాలి సమాజ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పాండురంగ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. పాండురంగ స్వామి, రుక్మిణి ఉత్సవమూర్తులను ప్రత్యేక రథంపై ఉంచి మేళ తాళాలతో, భాజా భజంత్రీలతో వైభవంగా రథోత్సవాన్ని నిర్వహించారు. ఆలయం నుండి మొదలైన శోభాయాత్ర బళ్లారి రోడ్డు, వినాయక కూడలి, తేరు వీధి, కోట ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయం వరకు అక్కడి నుండి మెయిన్ బజార్, ఓబులాచారి రోడ్డు మీదుగా ఆలయం వరకు కొనసాగింది. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అన్నదానం జరిగింది. అనేకమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల క్రీడా సంబరాలకు శ్రీకారం







**16 జట్లకు రూ.1.20 లక్షల జెర్సీలు బహూకరణ**

**నిసార్ యాసీన్ సేవాభావానికి ఉపాధ్యాయుల ప్రశంసలు**

**టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఘన ప్రారంభం**

**కదిరి,జూలై26.అక్షర టైమ్స్:-** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కదిరి టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఎస్‌టీఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్‌వైపీఎస్ఎన్ వ్యవస్థాపకుడు నిసార్ యాసీన్ సౌజన్యంతో టోర్నీలో పాల్గొంటున్న 16 క్రికెట్ జట్లకు రూ.1.20 లక్షల విలువైన జెర్సీలను అందజేయడం విశేషంగా నిలిచింది. కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ డీఈఓ జాన్ రెడ్డప్ప, మండల విద్యాశాఖ అధికారి-1 చెన్నకృష్ణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఖాదర్ వలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జెర్సీలను పంపిణీ చేసి టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలంటే క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా ఏకాగ్రత, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఒకే తరహా జెర్సీలతో బరిలోకి దిగడం ద్వారా జట్లలో ఐక్యత, క్రమబద్ధత ప్రతిఫలిస్తుందని చెప్పారు. జెర్సీల పంపిణీకి సహకరించిన నిసార్ యాసీన్‌కు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టోర్నీలో జరిగిన తొలి మ్యాచ్‌లో కదిరి-1 జట్టు, గోరంట్ల జట్టుపై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అద్భుత ప్రదర్శన చేసిన భార్గవకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును నిసార్ యాసీన్ అందజేశారు. రెండో మ్యాచ్‌లో రొద్దం జట్టు, నంబులపులకుంట-1 జట్టుపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటతీరును కనబరిచిన నరేష్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు కుంచెపు శ్రీనివాసులు, రుద్రమరెడ్డి, ఆజం బాషా, లక్ష్మీనారాయణరెడ్డి, అశ్వర్థ, శంకర్ నారాయణ, రబ్బానీ, మహేంద్రతో పాటు 16 మండలాలకు చెందిన ఉపాధ్యాయ క్రికెట్ జట్ల సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నీకి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.

# నేటి నుంచి 'ఇంటింటికీ లోకేష్

**నల్లచెరువులో ఎమ్మెల్యే కందికుంటతో ఘన ప్రారంభం**

**45 రోజులపాటు ఇంటింటికీ టీడీపీ ప్రచార యజ్ఞం**

**వీవర్స్ కాలనీ నుంచి డోర్ టు డోర్ కార్యక్రమానికి శ్రీకారం**

**పార్టీ శ్రేణులంతా తప్పనిసరిగా పాల్గొనాలని మండల కన్వీనర్ రాజశేఖర్ పిలుపు**



**నల్లచెరువు,జూలై26.అక్షరటైమ్స్:-** తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ లోకేష్' కార్యక్రమానికి నల్లచెరువు మండలంలో సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టనున్నారు. కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 9 గంటలకు నల్లచెరువు గ్రామంలోని వీవర్స్ కాలనీ నుంచి డోర్ టు డోర్ ప్రచారం ప్రారంభమవుతుందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలను నేరుగా కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించనున్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టే దిశగా ఈ కార్యక్రమం కొనసాగనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయనున్నారు. అలాగే ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను సేకరించి పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సందర్భంగా నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ, మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జ్లు, యూనిట్ ఇన్‌చార్జ్లు, బూత్ ఇన్‌చార్జ్లు, మండల నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వార్డు ఇన్‌చార్జ్లు, మహిళా నాయకులు, కె ఎస్ ఎస్ సభ్యులు, పి ఏ సి ఎస్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 'ఇంటింటికీ లోకేష్' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీ--ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత పటిష్ఠం చేయడమే లక్ష్యమని టీడీపీ నాయకులు తెలిపారు.

# తమిళనాడు ఆల్ ఇండియా కరాటే టోర్నమెంట్‌లో సిరిపి వెంకటేష్ కరాటే అకాడమీ" సంచలనం

**పతకాల పంట కరాటే శిష్యకులు మాస్టర్ సిరిపి వెంకటేష్**



**ధర్మవరం,జూలై26.అక్షరటైమ్స్:-** తమిళనాడులోని సేలం జిల్లా ఇడప్పాడి వేదికగా జులై 25, 26 తేదీలలో అత్యంత వైభవంగా జరిగిన సోసాయి మెమోరియల్ - ఆల్ ఇండియా క్యోకుషిన్ కరాటే జూనియర్స్ కాటా ఉ కుమిటే టోర్నమెంట్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరానికి చెందిన సిరిపి వెంకటేష్ కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో పతకాల పంట పండించారు.తమిళనాడు క్యోకుషిన్ చిన్నాస్ కరాటే అసోసియేషన్' మరియు వరల్డ్ సో-క్యోకుషిన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ పోటీలలో దేశవ్యాప్తంగా వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. తీవ్రమైన పోటీ వాతావరణంలో అకాడమీ విద్యార్థులు కాటా మరియు కుమిటే విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచారు. అనంతరం కరాటే మాస్టర్ చిలిపి వెంకటేష్ విజేత వివరాలు తెలుపుతూ కాటా ( విభాగం విజేతలుప్రథమ స్థానం సీరిపి ఉజ్వల్ (అండర్-7), బుగ్గ హేమంత్ (అండర్-7), సాకే లోకేష్ (అండర్-8, అండర్-10), బోయ మోక్షిత (అండర్-9), అగ్రహారం శ్రీ చందన (అండర్-11), సరిగా చరణ్ సాయి (అండర్-12), సంగాల యశ్వంత్ (అండర్-12), బుగ్గ వంశీ కృష్ణ (అండర్-12). ద్వితీయ స్థానం పాల్యం ఆదిత్య (అండర్7), జక్క గీతిక (అండర్-9), సాకే సుశాంత్ (అండర్-9)., కాగాతృతీయ స్థానం గురుకుల్ మోక్షిత (అండర్-13), ముక్కర గోవర్ధన్ (అండర్-13)., కుమిటే - ఫైట్ విభాగం విజేతలులో తృతీయ స్థానం: సాకే లోకేష్ (అండర్-8), నంబూరు వేద శ్రీ (అండర్-8), అగ్రహారం శ్రీ చందన (అండర్-11). ప్రత్యేక పురస్కారాలులో ఫియర్‌లెస్ ఫైటర్ బుగ్గ హేమంత్ (అండర్-7),బోల్డ్ ఫైటర్స్ బుగ్గ వంశీ కృష్ణ (అండర్-12), బి. ప్రవీణ్ కుమార్ (అండర్-12), కలరని తెలిపారు. అనంతరం అకాడమీ మాస్టర్, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ వేదికపై మన ధర్మవరం విద్యార్థులు ఇంతటి ఘన విజయం సాధించడం ఎంతో గర్వకారణమని, విద్యార్థుల కఠిన శ్రమ, క్రమశిక్షణే ఈ విజయానికి మూలమని తెలిపారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి మన ప్రాంతానికి పేరు తెచ్చిన క్రీడాకారులను, కోచ్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హృదయపూర్వకంగా అభినందించారు.


# కీర్తిశేషులు శ్రీ ప్రగడ కోటయ్య 111వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



**ధర్మవరం,జులై26.అక్షరటైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కీర్తిశేషులు శ్రీ ప్రగడ కోటయ్య 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) శ్రీ కొండయ్య, ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) సువర్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య, సహాయ సంచాలకులు బి. రామకృష్ణ, జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు రావు, చేనేత శాఖ అధికారులు, చేనేత కార్మికులు, నేత కళాకారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.అధికారులు కీర్తిశేషులు ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు అధికారులు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య భారత స్వాతంత్ర్య సమరంలో విశేష పాత్ర పోషించిన మహనీయులలో ఒకరని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన ప్రదర్శించిన త్యాగనిరతి, ధైర్యసాహసాలు, దేశభక్తి భావం నేటి తరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా సమాజ శ్రేయస్సు, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు.ముఖ్యంగా చేనేత రంగ అభివృద్ధికి, నేత కార్మికుల సంక్షేమానికి శ్రీ ప్రగడ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారి జీవనోపాధి మెరుగుపడేలా అనేక చర్యలు చేపట్టేందుకు కృషి చేశారని వివరించారు. గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి, స్వదేశీ వస్త్రాల ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి అంశాల్లో ఆయన అందించిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.నిజాయితీ, సేవాభావం, అంకితభావం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను ఆచరణలో చూపిన మహనీయుడు ప్రగడ కోటయ్య అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ సేవకు అంకితమవ్వాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన జాతీయ అవార్డు గ్రహీత ధర్మవరం డిజైనర్ నాగరాజును ఘనంగా సన్మానించారు. అలాగే చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన చౌడప్ప, మార్కండేయ, అల్లాబక్ష్, దాసరి శ్రీనివాసులును శాలువా, జ్ఞాపికలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న చేనేత కార్మికులు, నేత కళాకారులు ప్రగడ కోటయ్య సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ చేనేత రంగ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేత కళాకారులు ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై అక్రమ పార్కింగ్ ప్రమాదాలకు ఆహ్వానం.!





**రాధిక థియేటర్ పక్కన టీ స్టాల్ ముందు వాహనాల నిలుపుదలతో రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది.అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన**

**కదిరి,జూలై26.అక్షరటైమ్స్:-** కదిరి పట్టణంలోని రాధిక థియేటర్ ప్రక్కన ఉన్న టీ స్టాల్ ముందు జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో వాహనాలను యథేచ్ఛగా పార్కింగ్ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. టీ స్టాల్ వద్దకు వచ్చే వాహనాలు రహదారిపైనే నిలిపివేయడంతో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో భారీ వాహనాలు, కార్లు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో అక్రమ పార్కింగ్ ప్రమాదాలకు దారితీసే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీ స్టాల్ వద్దకు వచ్చే కస్టమర్లు తమ వాహనాలను రహదారిపైనే నిలిపివేస్తుండటంతో ఒకవైపు ట్రాఫిక్ నెమ్మదించడమే కాకుండా ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకదానిని ఒకటి తప్పించుకునే క్రమంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాత్రి వేళల్లో వెలుతురు తక్కువగా ఉండటంతో ఈ ప్రమాదం మరింత పెరుగుతోందని వాహనదారులు చెబుతున్నారు. స్థానికులు పలుమార్లు ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. జాతీయ రహదారిపై పార్కింగ్ నిషేధం ఉన్నప్పటికీ నిబంధనలు బహిరంగంగానే ఉల్లంఘించబడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కంటే ముందస్తు చర్యలు తీసుకుని జాతీయ రహదారిపై అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. టీ స్టాల్ నిర్వాహకులు కూడా తమ వద్దకు వచ్చే వాహనాలను రహదారిపై కాకుండా సురక్షిత ప్రదేశాల్లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ రహదారిపై నిర్లక్ష్యంగా కొనసాగుతున్న ఈ అక్రమ పార్కింగ్‌పై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగాక చర్యలు తీసుకోవడం కంటే, ప్రమాదాన్ని ముందే నివారించడమే అధికారుల బాధ్యత అని వారు స్పష్టం చేస్తున్నారు.